# ఖో ఖో రంగంలో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ కీర్తి పతాకం

- రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీనిధి గ్లోబల్ హైస్కూల్ విద్యార్థిని ఐశ్వర్య ఎంపిక
- ఆనందం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131వ డివిజన్ పరిధిలోని పద్మనగర్ ఫేజ్%-%2లో ఉన్న శ్రీనిధి గ్లోబల్ హైస్కూల్‌కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎం. ఐశ్వర్య రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికై విశేష ప్రతిభను చాటింది. స్కూల్ పిఈటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్రమపద్ధతిలో శిక్షణ పొంది, హైదరాబాద్‌లో జరిగిన సీనియర్ ఖో ఖో ఎంపిక పోటీల్లో అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం సంపాదించింది. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా పెద్దపల్లి వద్ద జరగనున్నాయి. ఈ పోటీల్లో ఐశ్వర్య హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి, డైరెక్టర్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ కోమలి ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఎ"మా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తుండటం పాఠశాలకు గర్వకారణం అన్నారు. ఐశ్వర్య సాధన ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అవుతుందన్నారు. పిల్లలకు విద్యతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం ఉండాలి" అని పేర్కొన్నారు. అలాగే వారు శిక్షకుడు శ్రీకాంత్ కృషిని ప్రశంసిస్తూ ఎ"విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఆయన చేసిన మార్గదర్శకత ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్తులో ఐశ్వర్య జాతీయ స్థాయిలోనూ మెరిసి మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.

# చీమల భయంతో వివాహిత సూసైడ్



**అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పిఎస్ మంగళవారం సాయంత్రం 05:30 గంటల సమయంలో అమీన్ పూర్ పరిధిలోని, నవ్య హొమ్స్ నందు ఒక వివాహిత ద్యావనపెల్లి మనిషా(25) చీమలకు భయపడి(మైర్మేకోఫోబియా) ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని చనిపోయింది. 2022 సంవత్సరంలో మనీషాకి మంచిర్యాలవాసి అయిన చిందం శ్రీకాంత్ (35) అను వ్యక్తితో వివాహం జరిగినది. వారికి ఒక కూతురు అన్విక(3), రెడున్నర సంవత్సరాల క్రితం ఉద్యోగరిత్యా భార్య భర్తలిద్దరూ అమీన్ పూర్ కి వచ్చి నవ్య హొమ్స్ నందు నివాసం ఉంటున్నారు.అయితే మనిషాకి చిన్నప్పటి నుండి చీమలు అంటే భయం. మంగళవారం ఉదయం భర్త డ్యూటీకి వెళ్లాడు సాయంత్రం 05:30 సమయంలో భర్త ఇంటికి వచ్చి చూసేసరికి మెయిన్ డోర్ లోపలి నుండి గడి పెట్టి ఉండడంతో చుట్టుప్రక్కలవారి సహాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా మనీషా ఇంట్లో ఫ్యానుకి చీరతో ఉరివేసుకొని వేలాడుతూ ఉన్నది. పోలీసులు గదిని పరిశీలించగా అక్కడ ఒక నోట్‌బుక్‌లో మృతురాలు రాసిన సూసైడ్ నోట్ లభించింది. అందులో శ్రీ ఐయాం సారీ ఈ చీమలతో బ్రతకడం నావల్ల కావట్లేదు.. కూతురు అన్వి జాగ్రత్త అన్నవరం, తిరుపతి, ఎల్లమ్మ మొక్కులు తీర్చండి అని రాసి ఉంది.ఈ సూసైడ్ నోట్ ఆమె ఫోబియా తీవ్రతను, మానసిక క్షోభను తెలియజేస్తుంది. సమాచారం అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురా నగర్ లో నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్






**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని మధురా నగర్ లో నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, సినీ నటుడు సుమన్,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, గౌడ సంఘం నాయకులతో కలిసి గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జరిగింది..
ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలో బీసీ బిడ్డకు అవకాశం వచ్చినందున బీసీ నాయకులు, ప్రజలు మన బీసీ బిడ్డకు సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని కోరారు..గౌడ కులస్తుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదాని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు, గౌడ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు..

# రుద్ర హొమం, చండీ హొమం తదితర పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.యం.ప్రతాప్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మాణిక్య నగర్ లో, శ్రీ కామాక్షి సమేత ఏకాంమ్రనాథ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో, మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన రుద్ర హొమం చండీ హొమం తదితర పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, ఆలయ పునర్ నిర్మాణం చాలా చక్కగా జరిగిందన్నారు,దేవాలయ పుణ నవగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమంలో భాగంగా, యజ్ఞ, యాగాలు, మహా కుంభాభి షేకాలు నిర్వహిస్తూ, మాణిక్య నగర్ బస్తివాసులనే గాక,చుట్టు ప్రక్కల కాలనీ, బస్తి వాసులను కలుపుకొని పోతూ, ఆధ్యాత్మికను పెంపొందిస్తున్న మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాణిక్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు రాజేష్, ఖలీల్, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్,నాగరాజ్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మధు, జయేందర్ రెడ్డి,ఆలయ కమిటీ: సురేష్, రఘునాథరెడ్డి, గోపాల్ రెడ్డి,సలహాదారులు: ఇంద్రసేనారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, భీమప్ప,కాలనీ సీనియర్ సిటిజన్లు: పోచయ్య, కేవీఆర్ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చార్యులు, మాణిక్య నగర్ వాసులు, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీతో విద్యార్థుల చైతన్య సందేశం

- ఘనంగా జీడిమెట్లలో సైబర్ సేఫ్టీ డే కార్యక్రమం
- సమాజం సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటేనే డిజిటల్ భద్రత సాధ్యమవుతుందిఎ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి












**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.** .తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సైబర్ సేఫ్టీ డే కార్యక్రమం లో భాగంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ విద్య జూనియర్ కళాశాల విద్యార్థులు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఘనమైన ర్యాలీని నిర్వహించారు. దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీ సందర్భంగా విద్యార్థులు సైబర్ నేరాల ప్రమాదాలను తెలియజేస్తూ, "సైబర్ నేరాల బారిన పడకండి", "సురక్షితంగా ఇంటర్నెట్ వాడండి", "మీ వ్యక్తిగత వివరాలను పంచుకోకండి" వంటి సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. తరువాత జీడిమెట్లలోని ఎంపీఆర్ కన్వెన్షన్ హాల్లో జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ప్రత్యేక చర్చ జరిపారు. సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎ "ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయరాదు, తెలియని వ్యక్తులకు బ్యాంక్ వివరాలు లేదా వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదన్నారు. సోషల్ మీడియా వాడకంలో నియంత్రణ అవసరం" అని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఏసీపీ వివరంగా సమాధానమిచ్చారు. అలాగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల రకాలు, వాటిని నివారించుకునే మార్గాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ , ఇతర పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం విజయవంతం

- శభాష్ రంగారెడ్డి టీం






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మండలం పొద్దటూరు పరిధిలోని ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం విజయవంతం అయింది. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ రాష్ట్ర స్థాయి సమావేశంలో జర్నలిస్ట్ ల సమస్యలపై విస్తృత%శీ%గా చర్చించారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో మాజీ ఐజేయూ అధ్యక్షులు దేవులపల్లి అమర్, జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ, జాతీయ నాయకులు సత్యనారాయణ, మాజిద్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు కిషన్ ల ఆధ్వర్యంలో 33 జిల్లాల నుండి తరలి వచ్చిన ప్రతినిధులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్, కోశాధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,ఈ సి మెంబెర్స్, జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.హాజరైన ప్రతినిధులకు హెూప్ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ చిరు కానుకను అందించారు. శభాష్ రంగారెడ్డి టీం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన రంగారెడ్డి టీం ను జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు, ప్రతినిధులు అందరూ ప్రశంశించారు.ఈ సమావేశాలలో నియోజకవర్గ అధ్యక్షులు యాదయ్య, శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్, జీలాని పాషా తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

- విద్యార్థులకు ఎల్లవేళలా మా తోడ్పాటు : నాయిని ఉదయ్ రంజన్ గౌడ్.







**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని విద్యార్థులకు ఆస్య ఫౌండేషన్ సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్ లను గ్రామానికి నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, అస్య పౌండెషన్ ద్వారా, ఫౌండర్ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది విద్యార్థుల్లో ఉత్సాహం నింపి, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, వాళ్లు మంచి చదువులు చదువుకునేలా ప్రోత్సహించడానికి వారికి ఈ స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలియజేశారు. విద్యార్థులకు పాఠశాల లో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించ డంలో అలాగే ఇతర ఎలాంటి అవసరాలు ఉన్న, అవన్నీ తీర్చడం తమ బాధ్యత అని, నాతోపాటు కూచారం గ్రామ పెద్దలు మరియు యువకులు కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ తమ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని తెలియజేశా రు. ఇకముందు కూడా ఇలాంటి సేవా కార్య క్రమాలు కొనసాగిస్తామ ని, విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా దాతల సహకారంతో వెంటనే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలియజేశారు.జిల్లా పరిషత్ హై స్కూల్ లోని 75 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేసిన సందర్భంగా అస్య ఫౌండేషన్ ఫౌండర్ శ్రీరామ్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత , ఉపాధ్యాయులు మరియు కూచారం గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆస్య ఫౌండేషన్ సభ్యులు సోమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, ఉపాధ్యాయులు, కూచారం గ్రామ మాజీ సర్పంచ్ నాయిని లక్ష్మీ నర్సింలు గౌడ్, గ్రామస్తులు కృష్ణ గౌడ్, మలావత్ రాజు నాయక్, మధు గౌడ్,నందు గౌడ్, సాయి గౌడ్ ,కుమార్ గౌడ్, మొద్దు ఇమాన్యుయేల్, డప్పు ఎల్లం, నారం రమ్య తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో పట్టపగలు దారుణ హత్య నిందితులను పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

**- పాత కక్షలే మృత్యువుకు దారి**

**జగద్గిరిగుట్ట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**

జగద్గిరిగుట్టలో బుధవారం పగటిపూట చోటుచేసుకున్న దారుణ హత్య కేసును సైబరాబాద్ పోలీసులు వేగంగా చేదించారు. జగద్గిరిగుట్ట పోలీసులు, బాలానగర్ ప్రత్యేక ఆపరేషన్ బృందం తో కలిసి సమన్వయంతో దర్యాప్తు జరిపి మృతుడు రోషన్‌కుమార్ సింగ్ (22)పై హత్యాకాండకు పాల్పడిన ముగ్గురు రౌడీషీటర్లను అరెస్టు చేశారు. ఈ మేరకు బాలానగర్ డిసిపి కార్యాలయంలో డిసిపి కోటిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.ముందస్తు ప్రణాళికతో హత్య ు పగతో దాడిపోలీసుల వివరాల ప్రకారం ప్రధాన నిందితుడు తనుగుండ్ల బాలశోరెడ్డి ఏ బాద్షా (21) గతంలో రౌడీషీట్ ఉన్న వ్యక్తి. అతనికి షరీఫ్ అనే వ్యక్తితో చాలాకాలంగా విభేదాలు ఉన్నాయి. ఆ విభేదాల మధ్య రోషన్‌కుమార్ షరీఫ్ వైపు నిలవడం బాలశోరెడ్డికి తీవ్ర ఆగ్రహం కలిగించింది. రోషన్ తనను బెదిరించడంతో అతనిపై ప్రతీకారం తీర్చుకోవాలనే దురుద్దేశంతో ప్రణాళిక రచించాడు. ఈ మేరకు ఆన్‌లైన్ ద్వారా ఒక కత్తిని కొనుగోలు చేసి, తన స్నేహితులు సయ్యద్ మహమూద్ (28), ఆదిల్ ఏ ఆదిత్య ఏ ఆది (26)లను తన కుట్రలో భాగస్వాములుగా చేసుకున్నాడు.బస్టాండ్ వద్ద రక్తపాతంనవంబర్ 5 సాయంత్రం జగద్గిరిగుట్ట బస్టాండ్ వద్దే నిందితులు తమ దారుణ ప్రణాళికను అమలు చేశారు.బాలశో రెడ్డి రోషన్‌ను మాట్లాడటానికి పిలిచి, మహమూద్ వెనుకనుంచి




రోషన్ దుస్తులు పట్టుకున్నాడు. వెంటనే బాలశోరెడ్డి కత్తితో రోషన్ ఛాతీ, పొత్తికడుపు, వీపు భాగాల్లో విచక్షణారహితంగా పొడిచాడు. దీంతో రక్తసిక్తమైన రోషన్ అక్కడికక్కడే నేలకూలగా నిందితులు మోటారు సైకిల్‌పై పారిపోయారు. ఈ ఘటన రద్దీగా ఉన్న బహిరంగ ప్రదేశంలో పగటిపూట జరగడంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది. తీవ్ర గాయాలతో నేలపై కుప్పకూలిన రోషన్‌ను స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి మార్చారు. అయితే అక్కడ చికిత్స ఫలించక మృతిచెందాడు.స్వాధీనం చేసిన వస్తువులుపోలీసులు నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కత్తి, రక్తంతో తడిసిన దుస్తులు, మోటారు సైకిల్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు, మృతుడి నేర చరిత్రబాలశోరెడ్డి ఏ బాద్షా : గతంలో రెండు హత్యాయత్న కేసుల్లో నిందితుడు.ఆదిల్ ఏ ఆదిత్య ఏ ఆది : అత్యాయత్నం, గాయపరిచిన నేరాల్లో మూడు కేసుల్లో నిందితుడు.మృతుడు రోషన్‌కుమార్ సింగ్ : పలు హత్య, కుట్ర, నిబంధనల ఉల్లంఘన కేసుల్లో నిందితుడు.పోలీసు దర్యాప్తు ు వేగవంతమైన చర్యసైబరాబాద్ ఎస్‌ఓటి డిసిపి శోభన్‌కుమార్, అదనపు ఉప కమిషనర్ విశ్వప్రసాద్, బాలానగర్ ఏసిపి నరేష్‌రెడ్డి పర్యవేక్షణలో, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్లు వెంకటేశం, శివకుమార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు రాత్రింబవళ్లు శ్రమించి, దాడి దృశ్యాలు, సీసీటీవీ ఫుటేజ్ లు, సాంకేతిక నిఘా ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.ప్రజలకు పోలీసుల విజ్ఞప్తిహత్య సమయంలో కొంతమంది వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా దాడిని తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించినట్లు పోలీసులు గుర్తించారు."నేరాన్ని చిత్రీకరించడం కంటే పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. సకాలంలో సమాచారం ప్రాణాలను కాపాడుతుంది" అని సైబరాబాద్ మేడ్చల్ డిసిపి ఎన్. కోటి రెడ్డి సూచించారు.

## రాషుక్ నాగర్ లో సాయిబాబా ఆలయంలో, పూజలో పాల్గొన్నా మున్సిపల్, కరెంట్, వాటర్ విభాగం అధికారులు





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాషుక్ నాగర్ కాలనీ లో సాయిబాబా ఆలయంలో పూజ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కరెంట్ డిపార్ట్ మెంట్ ఏఈ, వాటర్ విభాగం అధికారీ మేనేజర్ పాల్గొన్నారు. కాలనీ లో సాయిబాబా ఆలయం అభివృద్ధి కి అన్ని విధాల కృషి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. కార్యక్రమం లో కాలనీ అద్యక్షులు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గాజులరామారం షణ్ముఖ పీఠం లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**- భక్తి పరవశంలో పాల్గొన్న భక్తజనం వెలుగులతో మెరిసిన దేవాలయ ప్రాంగణం**







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**

కార్తీక పౌర్ణమి సందర్భముగా గాజులరామారం డివిజన్ పరిధిలోని షణ్ముఖ పీఠం ఆలయంలో బుధవారం పూజా కార్యక్ర మాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అలరించాయి. మంగళవారం సాయంత్రం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు బుధవారం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగాయి.మొదట గణపతి పూజ, రుద్రాభిషేకం, సుబ్రహ్మణ్య స్వామి ఆరాధనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులు దీపాలను వెలిగించి, కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా జరిపారు. దీపాల వెలుగులతో మెరిసిపోయిన ఆలయ ప్రాంగణం చూడచక్కగా మారింది. సాంప్రదాయ సంగీత నాదాలతో పాటు భక్తి గీతాలు ఆలయ పరిసరాలను మార్మోగించాయి. ఈ సందర్భంగా ధర్మకర్త రమేష్ మాట్లాడుతూ ు "కార్తీక మాసం భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యం నింపే పవిత్ర పుణ్య కాలం అన్నారు. ఈ పీఠంలో ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు సమిష్టిగా దీపాలు వెలిగించి శివపూజలు చేస్తే కుటుంబ శాంతి, ఐశ్వర్యం చేకూరుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి" అన్నారు. ఆయన ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం కూడా ఏర్పాటు చేయబడగా, దాదాపు వందలాది మంది భక్తులు భోజనంలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. బాలభక్తులు పాడిన సుబ్రహ్మణ్య గీతాలు భక్తులను ఆనంద పరవశంలో ముంచెత్తాయి . ఆలయ మండపంలో సాంప్రదాయ పూజలతో పాటు హరతి కార్యక్రమం నిర్వహించగా, భక్తులు దీపారాధనలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రమేష్ పేద భక్తులకు ఉచిత దీపాలు, పూజా సామగ్రి పంపిణీ చేయడం విశేషం. ఆలయ పరిసరాల్లో పోలీస్ బందోబస్తు, స్వచ్ఛతా కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. ఆధ్యాత్మికత, సామాజికత, సేవా స్ఫూర్తి కలగలిపిన షణ్ముఖ పీఠం పౌర్ణమి ఉత్సవం స్థానికుల హృదయాలను ఆకట్టుకుంది.

## యు జి డి సమస్య పరిష్కారానికి అభివృద్ధి పనుల ప్రారంభంలి





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి డివిజన్ లోని చక్రిపురం కాలనీ లో గత కొంతకాలంగా యు జి డి సమస్యల నేపథ్యంలో, స్థానిక నాయకులు వినోద్ నాయి, రామ్ రెడ్డి,రాఘవ రెడ్డి ఫిర్యాదు మేరకు ఈరోజు 60 మీటర్ల యు జి డి పైప్‌లైన్ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ పనులకు వేగం పెంచనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు వినోద్ నాయి, రామ్ రెడ్డి, శ్రీసాయి కిరణ్, రవీందర్ నాయక్, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగరాజు గుప్త, రామ్‌కుమార్, సాయి కుమార్,మున్నీ, నిర్మల హాజరయ్యారు.

## ఆరోగ్య సేవల బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలి: కలెక్టర్ పి. ప్రావీణ్య

**- 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ-బ్రీఫింగ్ సమావేశంం**



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిల్లాలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత పెంపునకు అధికారులు, వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ–బ్రీఫింగ్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమీక్షలో జిల్లాలోని ప్రాంతీయ ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను సందర్శించి మానవ వనరులు, ల్యాబ్ సదుపాయాలు, ఫార్మసీ, డైట్, ఆసుపత్రిలో వస్తున్న ఇన్, అవుట్ పేషంట్‌ల పరిమాణం, పారిశుద్ధ్యం,సేవలపై సమగ్ర సమీక్ష జరిపింది. భారత ప్రభుత్వ ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు ఈ సంగారెడ్డి జిల్లాలో బృందం పర్యటించింది. పర్యటనలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు ఆరోగ్య సంస్థల్లో అందిస్తున్న సేవలు, మానవ వనరులు, ఔషధాల లభ్యత, మాతృ – శిశు ఆరోగ్య సేవల అమలు, ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్ల ప్రగతి తదితర అంశాలను పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రి, పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్, నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్,సదాశివ్ పేట సిహెచ్‌సి, ఆత్మకూరు, కంగ్టి, ఆర్‌సీ పురం ప్రాథమిక కేంద్రాలు, మార్బ్ నగర్ , ఇందిరానగర్ బస్తీ దవాఖాన, ఆయుష్ డిస్పెన్సరీలను సందర్శించి వివరాలు సేకరించారు. బృందానికి టీమ్ లీడర్‌గా ప్రాంతీయ డైరెక్టర్, ఆరోగ్యం %ఠ% కుటుంబ సంక్షేమ శాఖ,( తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ ) డాక్టర్ అనురాధ మేడోజు వ్యవహరించారు. సభ్యులుగా డాక్టర్ సంతోష్ నాయక్ కన్సల్టెంట్, డాక్టర్ రంజన్ దాస్ ప్రతినిధి, హైదరాబాద్ డాక్టర్ కవిత చౌదరి సీనియర్ కన్సల్టెంట్, అరుణ్ శర్మ ఫైనాన్స్ కన్సల్టెంట్, ఆర్తి నరేడా కన్సల్టెంట్, , డాక్టర్ పర్వీన్ సుల్తానా సీనియర్ మెడికల్ ఆఫీసర్ హైదరాబాద్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా కామన్ రివ్యూ మిషన్ బృందం సమర్పించిన సూచనలను జిల్లాలో అమలుపచ్చి వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి నాగ నిర్మల , జి జి హెచ్ సూపరెంటెండెంట్ మురళీకృష్ణ , డిసిహె చ్ఓ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కుక్కల పట్టివేత



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో వీధి కుక్కల స్వైర విహారం వల్ల కుక్క కాటుకు గురై ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని ఆయా వార్డు ల లో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లూ క్రాస్ హైదరాబాద్ వారిచే కుక్కలను పట్టించి స్టెరిలైజేషన్ కోసం పంపించారు. విది కుక్కల డాడీ లో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తత కూడా అవసరం అధికారులు తెలిపారు.




## సంగారెడ్డి లో ఘనంగా గురు నానక్ జయంతి

**- సంగారెడ్డి గురుద్వారా కు వెళ్లే దారి లో కమాన్ నిర్మాణం తో పాటు సిఖ్ ల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు జగ్గారెడ్డి హామీ**





**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**

గురు నానక్ 556 వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణం లోని గురుద్వార ను సందర్శించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డోలక్ వాయిస్తూ భజన్ లో పాల్గొన్న జగ్గారెడ్డిగురు ద్వారా కు వెళ్ళే దారి లో రోడ్ పై కమాన్ ఏర్పాటు చేయాలని, సిఖ్ ల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరిన సర్దార్ లు కమాన్ డిజైన్ రెడీ చేసుకోండి నేను కట్టిస్తాను అని తెలిపిన జగ్గారెడ్డి మీకు కావల్సిన పనుల వివరాలు అందిస్తే అన్నీ చేయడానికి సిద్ధంగా ఉన్నానన్న జగ్గారెడ్డి తెలిపారు.

